# కీలక భేటీ..

- రేపు టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం
- తొలిసారి తెలంగాణకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్
- హాజరుకానున్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

02




అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
గురువారం 27, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :19 | పేజీలు :06

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

- ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు, ఉపాధ్యాయులు
- మార్చి 3న ఫలితాలు

04



# బీఆర్ఎస్ మెడకు రాజలింగమూర్తి హత్య

- నిన్న మర్డర్‌పై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి
- రాజలింగమూర్తి మరణంపై అనుమానం ఉందంటూ బాంబ్
- ఇవాళ మీడియా ముందుకు మృతుడి భార్య
- మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావుపై సంచలన ఆరోపణలు
- గండ్ర వెంకట రమణారెడ్డి, హరిబాబే కారణమన్న సరళ
- కేసు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన
- మేడిగడ్డపై కేసు వల్లే హత్య జరిగిందని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయంచేయాలని వేడుకోలు
- హాట్ టాపిక్‌గా మారుతున్న వరుస పరిణామాలు

**రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన కేసు**

02



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసు బీఆర్ఎస్ మెడకు చుట్టుకుంటోంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డితోపాటు ఆయన అనుచరుడైన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హరిబాబు కలిసి తన భర్తను హత్య చేశారంటూ మృతుడి భార్య, మాజీ కౌన్సిలర్ సరళ ఆరోపించడం రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది. తన భర్తది మామూలు హత్య కాదని, ముమ్మాటికి పొలిటికల్ మర్డర్ అని వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. డీఎస్పీ కూడా హత్య కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాగా. రాజలింగమూర్తి మరణంపై అనుమానం ఉందంటూ నిన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో బాంబు పేల్చిన సంగతి తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పోరాడిన రాజలింగమూర్తి, ఆయన తరపున న్యాయస్థానంలో వాదనలు వినిపించిన న్యాయవాది సంజీవరెడ్డితోపాటు డ్రగ్స్ కేసు నిందితుడు కేదార్ మరణాలు మిస్టరీగా ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. అంతేగాక మిస్టరీ మరణాలపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే సమగ్ర దర్యాప్తు చేస్తామన్నారు. ఈక్రమంలోనే గురువారం రాజలింగమూర్తి భార్య బీఆర్ఎస్ నేతలపై బహిరంగంగా ఆరోపణలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. వరుస పరిణామాల నేపథ్యంలో ఈ కేసు మున్ముందు ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది. – అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

# భర్త హత్యకు సుపారీ..

- లవర్‌తో కలిసి మర్డర్‌కు స్కెచ్
- అడ్వాన్స్‌గా రూ. లక్ష పేమెంట్
- ప్లాన్ బెడిసికొట్టి దొరికిపోయిన భార్య
- వీడిన యువ వైద్యుడి హత్యాయత్నం కేసు మిస్టరీ
- వారం రోజుల్లో ఛేదించిన మిల్స్ కాలనీ పోలీసులు
- ముగ్గురు నిందితుల అరెస్ట్.. రిమాండ్
- నగరంలో కలకలంరేపిన ఘటన..

04





# స్మగ్లర్లే సారథులు!

**విధి నిర్వహణలో కర్తవ్యాన్ని పక్కన పెడుతున్న కొందరు అధికారులు**

**అక్షర దర్బార్ ఎఫెక్ట్**



- అక్రమ ఆదాయం సమకూర్చుకోవడానికి మార్గాల అన్వేషణ
- ఈ క్రమంలో అనుకూల వ్యక్తులను డ్రైవర్లుగా నియామకం
- ఓ అధికారి వాహనానికి స్మగ్లర్ ఆరోపణలు కలిగిన వ్యక్తి డ్రైవర్!
- మరో అధికారి వాహనం డ్రైవర్ స్మగ్లర్లతో దోస్తీ
- అక్రమాలపై విచారణకు ఉన్నతాధికారుల ఆదేశాలు
- 'అక్షరదర్బార్' ఎఫెక్ట్


అటవీ శాఖలోని కొందరు అధికారులు విధి నిర్వహణలో తమ కర్తవ్యాన్ని పక్కన పెడుతున్నారు. అక్రమార్జన కోసం అనువైన మార్గాలను అన్వేషిస్తు న్నారు. ఈ క్రమంలో కలెక్షన్ కోసం తమకు అనుకూలంగా ఉండే వ్యక్తులను ఆఫీసులో వర్కర్ గా లేదా తమ వాహనానికి డ్రైవర్ గా నియమిస్తున్నారు. అక్రమార్కుల నుంచి తమకు అందే ముడుపులను వీరి ద్వారా వసూలు చేసుకుంటు న్నారు. అయితే ఇందులో కొందరు స్మగ్లర్లని సైతం సారథులుగా ముందు పెడుతుండటం తీవ్ర విమ ర్శలకు తావిస్తుంది. హనుమకొండ జిల్లాలో ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ ఓ రేంజ్ పరిధిలో స్మగ్లర్ ఆరో పణలు కలిగిన వ్యక్తి ఒక అధికారి వాహనానికి డ్రైవర్ గా పని చేస్తుంటే మరో అధికారి వాహనం డ్రైవర్ స్మగ్లర్లతో సన్నిహితంగా ఉంటుండటం చర్చనీయాశమైంది.
– అక్షరదర్బార్, హనుమకొండ

05

# రేపు నగరానికి బ్రహ్మానందం

- నిట్‌లో జరిగే వేడుకలకు హాజరు
- 28 నుంచి ఎన్ఐటీలో స్ప్రింగ్ స్ప్రీ
- మూడు రోజులు ఉత్సాహంగా కార్యక్రమాలు

05



అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

## రాజలింగమూర్తి హత్య

# బీఆర్ఎస్ మెడకు..

- రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన కేసు
- నిన్న మర్డర్‌పై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి
- రాజలింగమూర్తి మరణంపై అనుమానం ఉందంటూ బాంబ్
- మీడియా ముందుకు మృతుడి భార్య
- మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావుపై సంచలన ఆరోపణలు
- గండ్ర వెంకట రమణారెడ్డి, హరిబాబే కారణమన్న సరళ
- కేసు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన
- మేడిగడ్డపై కేసు వల్లే హత్య జరిగిందని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని వేడుకోలు
- హాట్ టాపిక్‌గా మారుతున్న వరుస పరిణామాలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసు బీఆర్ఎస్ మెడకు చుట్టుకుంటోంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డితోపాటు ఆయన అనుచరుడైన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హరిబాబు కలిసి తన భర్తను హత్య చేశారంటూ మృతుడి భార్య, మాజీ కౌన్సిలర్ సరళ ఆరోపించడం రాజకీయంగా ప్రకంపణలు రేపుతోంది. తన భర్తది మామూలు హత్య కాదని, ముమ్మాటికి పొలిటికల్ మర్డర్ అని వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. డీఎస్పీ కూడా హత్య కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాగా. రాజలింగమూర్తి మరణంపై అనుమానం ఉందంటూ నిన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో బాంబ్ పేల్చిన సంగతి తెలిసిందే.



కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పోరాడిన రాజలింగ మూర్తి, ఆయన తరపున న్యాయస్థానంలో వాదనలు విని పించిన న్యాయవాది సంజీవరెడ్డితోపాటు డ్రగ్స్ కేసు నిందితుడు కేదార్ మరణాలు మిస్టరీగా ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. అంతేగాక మిస్టరీ మరణాలపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే సమగ్ర దర్యాప్తు చేస్తామన్నారు. ఈక్రమంలోనే గురువారం రాజలింగమూర్తి భార్య బీఆర్ఎస్ నేతలపై బహిరంగంగా ఆరోపణలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. వరుస పరిణామాల నేపథ్యంలో ఈ కేసు ముమ్మందు ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

### - ముఖ్యమంత్రి న్యాయంచేయాలి

మేడిగడ్డ ప్రాజెక్టుపై కోర్టులో కేసు వేసిన కారణంగానే తన భర్తను హత్యచేశారని రాజలింగమూర్తి భార్య, మాజీ వార్డు కౌన్సిలర్ సరళ ఆరోపించారు. గురువారం భూపాలపల్లిలోని నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డితోపాటు ఆయన ప్రధాన అనుచరుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హరిబాబు కలిసి తన భర్తను హత్య చేయించారని ఆరోపించారు. రెండు గుంటల భూమి కోసం తన భర్త చనిపోలేదన్నారు. వందలు, వేల కోట్ల ప్రజాధనం దుర్వి నియోగం అవుతుందని పోరాడుతున్నందుకే బీఆర్ఎస్ నేతలు పొట్టనపెట్టుకున్నారన్నారు. డీఎస్పీ హత్య కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిం చారు. నిందితులు దొరికారు కదా.. హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, హరిబాబు పేరు ఎందుకు అంటూ నేను రాసిచ్చిన పేర్లుకాకుండా, వేరేవాళ్ల పేర్లు రాసి తనతో సంతకం తీసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాజలింగమూర్తి హత్య కేసును ప్రభుత్వం సీబీసీఐడీకి అప్పగించాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి మా కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు.

### ఫిర్యాదు చేస్తే దర్యాప్తు జరుపుతాం : సీఎం

తెలంగాణకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఇటీవల మరణించిన తీరు అనుమానాస్పదంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిన్న ఢిల్లీలో కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. హస్తిన పర్యటనలో భాగంగా బుధవారం మీడియా ప్రతినిధులతో రేవంత్‌రెడ్డి చిట్‌చాట్‌గా మాట్లాడుతూ రాజలింగమూర్తి హత్యపై హాట్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పోరాడిన రాజలింగమూర్తి, ఆయన తరపున న్యాయస్థానంలో వాదనలు వినిపించిన న్యాయవాది సంజీవరెడ్డితోపాటు డ్రగ్స్ కేసు నిందితుడు కేదార్ మరణాలు మిస్టరీగా ఉన్నాయని పేర్కొన్నారు. రాజలింగమూర్తి హత్య జరిగిన వెంటనే కాళేశ్వరంపై ఆయన దాఖలు చేసిన కేసును క్వాష్ చేయాలంటూ న్యాయస్థానాన్ని కోరారని, దీనిని బట్టే అసలేం జరిగిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. మిస్టరీ మరణాలపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే సమగ్ర దర్యాప్తు చేస్తామన్నారు. తద్వారా నిజాలు బయటికి వచ్చే అవకాశముందని పేర్కొన్నారు.

### గతంలో రేవంత్ పర్యటనలో దాడి

నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసులో ఏ 8 గా పోలీసులు పేర్కొన్న మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబుపైనే ప్రధానంగా చర్చ జరుగుతోంది. హత్య కేసులో ఇప్పటివరకు మొత్తం 10 మంది నిందితులను గుర్తించామని ప్రకటించిన పోలీసులు ఏడుగురిని అరెస్టు చేయగా.. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. అయితే.. కేసులో ఏ 8 గా ఉన్న మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబును పోలీసులు తాజాగా అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరగుతున్నా ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించలేదు. కాగా, గతంలో సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ చీఫ్ హోదాలో భూపాలపల్లి జిల్లాలో పాదయాత్ర జరిపినప్పుడు ఆయనపై కోడి గుడ్లతో దాడి జరిగింది. ఆ ఘటనలో హరిబాబు పాల్గొన్నట్లు ప్రచారం జరిగింది. తాజాగా రాజలింగమూర్తి హత్య కేసులోనూ హరిబాబు పేరే వినిపిస్తుండటం గమనార్హం.



నివాళులర్పిస్తున్న గోపు జయపాల్ రెడ్డి

## జయశ్రీకి నివాళి..

అక్షర దర్బార్,నర్సంపేట : నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రెడ్డి సంక్షేమ సంఘం సల హాదారుడు గోగుల ప్రతాప్ రెడ్డి సతీమణి గోగుల జయశ్రీ మృతి వారి కుటుంబానికి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలో గోగుల జయశ్రీ చిత్ర పటానికి స్థానిక రెడ్డి సంఘం నాయకులతో కలిసి జైపాల్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, బొమ్మనపల్లి కేశవరెడ్డి, డాక్టర్ మోహన్ రావు తదితరులు ఉన్నారు.



## తొగరు రామయ్య పల్లెలో పులి సంచారం

- కలకలం రేపుతున్న పాదముద్రలు
- పరిశీలించిన అటవీశాఖ అధికారులు
- పులి పాదముద్రలు కావని నిర్ధారణ

అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలో పులి సంచారం కలకలం లేపుతోంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని తొగరు రామయ్య పల్లె గ్రామంలో ఓ రైతు చేనులో పులి పాదముద్రలు ఉన్నట్లు తెలియడంతో అటవీ శాఖ అధికా రులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ సోమ, దుగ్గొండి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి వచ్చి పాదముద్రలను పరిశీలించారు. అయితే పులి పాద ముద్రలు చాలా పె ద్దగా ఉంటాయని గోర్ల గుర్తులు పడవని ఇక్కడ గోర్ల గు ర్తులు ఉన్నందున అవి పులి అడుగులు కావని హైనా లేదా కోన్ రీస్ అడుగులు అయి ఉండవచ్చని అన్నదాతలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు..



## డిప్యూటీసీఎం భట్టిని కలిసిన ఎమ్మెల్యే దొంతి

### నియోజకవర్గానికి నిధుల మంజూరుపై చర్చ

అక్షర దర్బా ర్,నర్సంపేట: హైదరాబాద్ ప్రగతి భవన్ లో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నర్సంపే ట నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఉన్నారు.

## కీలక భేటీ..

- రేపు టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం
- తొలిసారి తెలంగాణకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్
- హాజరుకానున్న సీఎం, డీప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహా రాల ఇంచార్జీగా నియమితులైన తర్వాత మీనాక్షీ నటరాజన్ తొలిసారి ఈనెల 28న హైదరాబాద్ రానున్నారు. ఈమేరకు గాంధీభవన్‌లో నిర్వహించే టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ప్రారంభంకానుంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి




విక్రమార్క, ఏఐసీసీ కార్య దర్శులు విష్ణు నాథ్, విశ్వ నాథన్ ముఖ్య ఆతిథులుగా పాల్గొంటారు. అదేవి ధంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలు హాజురుకానున్నారు. పార్టీని సంస్థా గతంగా పటిష్టం చేయడంతోపాటు జాతీయ, రాష్ట్ర రాజకీయాలపై ప్రధానంగా చర్చించనున్నారు. అదేవి ధంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే అంశంపైనా డిస్కస్ చేయనున్నట్లు సమాచారం.



ఎమ్మెల్సీ ఓటు వినయోగించుకున్న మహిళా ఉపాధ్యాయులు – అక్షర దర్బార్, మహబూబాబాద్


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

# మల్లన్నగుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేయాలి

- గుడిలో అన్ని ఏర్పాట్లు చేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

అక్షర దర్బార్ మల్హర్ : మంచి పద్దతి, ప్రశాంతత భక్తి మార్గంతోనే సాధ్యమవుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మండలంలోని నాచారం గ్రామ పరిధిలో మల్లయ్యపల్లిలో ని శ్రీ మల్లికార్జున స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలయ్యపల్లిలో ఆలయ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ఇంకా ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నాచారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న చిదురాల పురుషోత్తం, ఇటీవల మృతి చెందిన వేముల సంతోష్,, ఉప్పుల రాజు, శంకర్ కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడు జక్కు రాకేష్, మాజీ జెడ్పీటీసీ గొనె శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షుడు కాసాని శ్రీశైలం యాదవ్, మంథని మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, నాయకులు యాదగిరి రావు, కుమ్మరి సది, సుధాకర్, ఆలయ కమిటీ నిర్వాహకుడు చేవూరి రాజేందర్ యాదవ్, నాచారం మాజీ సర్పంచ్ కాసాని రామయ్య, గాదె భాస్కర్, పాషా, ఆకుల సమ్మయ్య, సుధాకర్, కాశవేని వెంకయ్య, కుమార్ పాల్గొన్నారు.



# బండారు శ్రీనుగౌడ్ కు చిలువేరు పరామర్శ..

అక్షర దర్బార్,కేసముద్రం: కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బండారు శ్రీను గౌడ్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత చిలువేరు సమ్మయ్య గౌడ్ గురువారం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. బాధితుడికి ఆర్థిక సహాయం అందజేసి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో చీకటి కిరణ్, బండారు గోపి, పబ్బతి సారంగం, మోరపాక యాకయ్య, రేగుల వెంకటరమణ, ఎసల్ల సత్యనారాయణ, చాగంటి శ్రీను, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# చక్కృతండాలో తాగునీటి ఎద్దడి

- నాలుగు రోజులుగా రాని మిషన్ భగీరథ నీళ్లు
- అవస్థలు పడుతున్న తండావాసులు
- పట్టించుకోని అధికారులు

గూడూరు, అక్షర దర్బార్ : గూడూరు మండలంలోని చకృతండా గ్రామపంచాయతీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా నెలకొంది. నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంటావార్పు, కాలకృత్యాలు, స్నానాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూగ జీవాలు సైతం దాహానికి అల్లాడిపోతున్నాయి. దాదాపు 500కు పై బడి జనాభా కలిగిన తండాలో నీటి కోసం మిషన్ భగీరథపైనే ఆధారపడుతున్నారు. ఈ మిషన్ భగీరథ సరఫరాలో ఏదైనా సమస్య ఏర్పడినప్పుడల్లా తండాలో నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. తాగునీటి కోసం మరో ప్రత్యామ్నాయం లేకపోవడంతో సమస్య తీవ్రమవుతోంది. గతంలో మిషన్ భగీరథ నీటి సరఫరా లేనప్పుడు చెరువులో తీసిన నల్లాల బావి నుంచి నీరు సరఫరా అయ్యేది. భగీరథ నీళ్లు వస్తుండడంతో ఆ పైపులైన్ ను నిర్లక్ష్యం చేయడంతో ప్రస్తుతం అది నిరుపయోగంగా మారింది.

## నిరుపయోగంగా మిషన్ భగీరథ ట్యాంక్..

ప్రతి ఇంటికి తాగునీరందంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఇంటికి నల్లాతో పాటు గ్రామానికి ఒక మిషన్ భగీరథ ట్యాంక్ ఏర్పాటు చేసింది. అయితే చకృతండాలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన భగీరథ నీళ్ల ట్యాంక్ ప్రారంభించకుండానే నిరుపయోగంగా మారింది. అధికారులు భగీరథ ట్యాంక్ను నిర్మించారే కానీ.. దానికి పైపులైన్ వేయడం మరిచారు.. దీంతో ప్రస్తుతం ఆ ట్యాంక్ నిరుపయోగంగా మారింది. ట్యాంక్కు పైపులైన్ కనెక్షన్ ఇస్తే కొంత వరకైనా నీటి ఎద్దడిని నివారించొచ్చని తండావాసులు భావిస్తున్నారు.

## చిన్నపాటి సమస్య.. రోజుల తరబడి నీటి సరఫరా బంద్..

భగీరథ నీటి సరఫరాలో చిన్నపాటి సమస్యకు రోజులు తరబడి నీటి సరఫరా బంద్ అవుతున్నది. తండాకు సరఫరా అయ్యే పైపులైన్ గేట్ వాల్ వద్ద చిన్నపాటి సమస్య తలెత్తగా వెంటనే మరమ్మతు చేయకపోవడంతో మూడ్రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నతాధి కారులకు విషయం తెలిపినా కూడా సమస్య పరిష్కా రం కాలేదు. దీంతో చేసేదేమి లేక గురువారం సాయం త్రం గ్రామ పంచాయతీ సిబ్బంది ట్యాం కర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. కానీ అది కూడా తా త్కాలిక ఉపశమనమే. 500కుపైగా జనాభాకు, వందలాది సంఖ్యలో ఉన్న జీవాలకు ఏ మూలన సరిపోని పరిస్థితి.



## ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తప్పనిసరి..

మిషన్ భగీరథ నీటి సరఫరాలో చిన్న సమస్య తలెత్తితే చాలు రోజుల తరబడి నీటి సరఫరా నిలిచిపోతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవి ప్రారంభంలోనే సమస్య తీవ్రంగా ఉంటే మున్ముందు పరిస్థితి ఏంటని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు తాగునీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తండాకు నల్లాల బావి నుంచి పైపులైన్ ను పునరుద్దరించి మిషన్ భగీరథ పైపులైన్ కు లింక్ చేస్తే భగీరథ నీళ్లు సరఫరా కానప్పుడు వినియోగించుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ మార్పు అవాస్తవం

- పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్, సీనియర్ నాయకులు కిషోర్ రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు: కాంగ్రెస్ పార్టీ మార్పుపై వస్తున్న వార్తలు అవాస్తవమని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ.. మా కుటుంబంలో శుభకార్యాలు, వ్యక్తిగత పనుల వల్ల పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదని, దీంతో కొంతమంది తమపై కావాలని దుష్ప్రచారాలు చేశారని మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆరు ఎంపీపీ, ఆరు జెడ్పిటీసి, సర్పంచ్, ఎంపీటీసీలను గెలిపించుకుంటామన్నారు. ఇప్పటికైనా తమపై దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని సూచించారు.. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్



మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్

అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సంతోష్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయపాల్ రెడ్డి, సోమయ్య, రాఘవరావు, బాపురెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ వెంకటాచారి, మున్సిపల్ మాజీ చైర్మన్ రామచంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మల్లేశం గౌడ్, శ్రీనివాస్ చారి, అరవింద్, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సరళిని పరిశీలించిన సిరంగి

అక్షర దర్బార్, పరకాల : నల్గొండ– వరంగల్ – ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూర్, పరకాల పట్టణ, మండలాల్లోని


పోలింగ్ సరళిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పరిశీలించారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి గెలుపు ఖాయం

## బీజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి గెలుపు ఖాయమని బీజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం తొర్రూరు పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి మూడు స్థానాల్లో విజయఢంకా మోగించబోతుందని తెలిపారు. ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యార్థి, నిరుద్యోగ వర్గాలకు అనేక హామీలను గుప్పించి అమలులో పూర్తిగా వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి సర్కారుకు ఎన్నికల్లో భంగపాటు తప్పదని తెలిపారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రెడ్డి, టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, బీజేపి జిల్లా, మండల నాయకులు శ్రీమాన్, శివరాజ్ యాదవ్, శంకర్, కుమార్, రాజేష్, రాంబాబు, కుమార్, సురేష్, విష్ణు, శేఖర్, భరత్, శివ, సంతోష్, నవీన్, శ్రీనాథ్, యాకన్న, రవి, సురేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

గురువారం
27.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక


మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ నందిరాం నాయక్

# భర్త హత్యకు సుపారీ..

- లవర్‌తో కలిసి మర్డర్‌కు స్కెచ్
- అడ్వాన్స్‌గా రూ. లక్ష పేమెంట్
- ప్లాన్ బెడిసికొట్టి దొరికిపోయిన భార్య
- వీడిన యువ వైద్యుడి హత్యాయత్నం కేసు మిస్టరీ
- వారం రోజుల్లో ఛేదించిన మిల్స్ కాలనీ పోలీసులు
- ముగ్గురు నిందితుల అరెస్ట్.. రిమాండ్
- నగరంలో కలకలంరేపిన ఘటన..

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్‌లో యువ వైద్యుడిపై హత్యాయత్నం మిస్టరీ వీడింది. వారం రోజుల్లోనే మిల్స్ కాలనీ పోలీసులు కేసు ఛేదించారు. వైద్యుడి భార్యే ప్రధాన సూత్రధారి అని తేల్చారు. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను చంచేందుకు స్కెచ్ వేసినట్లు నిర్ధారించారు. నిందితులైన వైద్యుడి భార్య గాదె ఫ్లోరా మరియా (వరంగల్), ఆమె ప్రియుడు జిమ్ ట్రైనర్ ఏర్రోళ్ల శామ్యూల్ (సంగారెడ్డి), వారికి సహకరించిన ఏఆర్ కానిస్టేబుల్ మంచుకురి రాజ్ కుమార్ (సంగారెడ్డి)ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈమేరకు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ మీడియాకు వివరాలు వెల్లడించారు.

## ప్రేమ.. పెళ్లి.. ఇల్లీగల్ ఎఫైర్

వరంగల్‌కు చెందిన డాక్టర్ సుమంత్‌రెడ్డికి ఫ్లోరా మరియాతో 2016లో ప్రేమ వివాహం జరిగింది. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. 2018లో సంగారెడ్డిలో బంధువుల విద్యాసంస్థలు ఉండగా వాటిని చూసుకోవడం కోసం భార్య ఫ్లోరాతో డాక్టర్ సుమంత్‌రెడ్డి సంగారెడ్డికి షిఫ్ట్ అయ్యారు. అక్కడ డాక్టర్ సుమంత్ రెడ్డి పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తుండగా, భార్య ఫ్లోరా మరియా స్కూల్లో టీచర్‌గా విధులు నిర్వహించేది. బరువు తగ్గడానికి సంగారెడ్డిలోని జిమ్ సెంటర్‌కి వెళ్తుండేది. అక్కడ కోచ్‌గా పని చేస్తున్న ఎర్రోళ్ల శామ్యూల్‌తో ఏర్పడిన పరిచయం వారిద్దరి మధ్య అక్రమ సంబంధానికి దారితీసింది. ఈ విషయం డాక్టర్ సుమంత్‌రెడ్డికి తెలవగా భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవి. ఈ కారణంగా డాక్టర్ సుమంత్ రెడ్డి అక్కడి నుండి ఫ్యామిలీని వరంగల్‌కి షిఫ్ట్ చేశారు. 2019లో ఫ్లోరా లెక్చరర్ ఉద్యోగం పొందింది. కొంతకాలం జనగామ జిల్లాలో, తర్వాత రంగశాయిపేటకు మారారు. దీంతో డాక్టర్ సుమంత్‌రెడ్డి వరంగల్‌లోని వాసవి కాలనీలో ఉంటూ కాజీపేటలో ప్రైవేట్ హాస్పిటల్ నడుపుకుంటూ ఉదయం వెళ్లి రాత్రి తన ఇంటికి వస్తుండేవాడు.

## హత్యకు సహరిస్తే ఇల్లు కట్టిస్తా..

ఫ్లోరా మరియా మాత్రం శామ్యూల్‌తో తన సాన్నిహిత్యాన్ని కొనసాగిస్తూనే ఉంది. డాక్టర్ సుమంత్‌రెడ్డి లేని సమయంలో శామ్యూల్‌ని ఇంటికి పిలిపించుకొని అతడితో వివాహేతర సంబంధం నడిపేది. విషయం తెలుసుకున్న డాక్టర్ సుమంత్ రెడ్డి ఆమెను మందలించేవారు. దీంతో వారిద్దరి మధ్య తరుచుగా గొడవలు జరుగుతుండేవి. ఈక్రమంలోనే ఫ్లోరా మరియా, శామ్యూల్‌లు డాక్టర్ సుమంత్ రెడ్డిని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని శామ్యూల్ స్నేహితుడైన ఏఆర్ కానిస్టేబుల్ రాజ్ కుమార్‌కు చెప్పాడు. డాక్టర్ సుమంత్ రెడ్డి హత్యకి సహకరిస్తే సంగారెడ్డిలో ఇంటిని నిర్మించి ఇస్తానని చెప్పగా రాజ్ కుమార్ ఒప్పుకొన్నాడు.

## రెక్కీ చేసి స్పాట్ సెలక్షన్.. దాడి

15 రోజుల కింద రూ. లక్ష ఫ్లోరా మరియా, శామ్యూల్‌కి ట్రాన్స్ఫర్ చెయ్యగా అందులో నుండి ఖర్చులకు రూ. 50 వేలు శామ్యూల్ తీసుకొని, మిగిలిన రూ. 50 వేలను కానిస్టేబుల్ రాజ్ కుమార్‌కి ఇచ్చాడు. ఈనెల 20వ తేదీన మధ్యాహ్నం సంగారెడ్డిలో సుత్తిని కొనుగోలు చేసి రాజ్‌కుమార్ మోటార్ సైకిల్‌పై ఇద్దరు కాజీపేటకు వచ్చారు. ముందుగా వారు అనుకున్న ప్రకారం డాక్టర్ సుమంత్ రెడ్డిని హత్యచేసేందుకు సీసీ కెమెరాలు, జన సంచారం లేని చీకటి ప్రదేశాన్ని ఎంచుకున్నారు. ఇందుకోసం ఇద్దరు రెక్కీ నిర్వహించారు. సుమంత్‌రెడ్డి రాత్రి తన క్లినిక్ ముగించుకొని కారులో బట్టుపల్లి రోడ్డు నుండి రంగాశాయపేట వెళ్తున్న క్రమంలో వెనుక ఫాలో అయ్యారు. బట్టుపల్లి శివారులో డాక్టర్ సుమంత్ రెడ్డి కారుపై దాడికి పాల్పడి శామ్యూల్, రాజ్‌కుమార్ విచక్షణారహితంగా కొట్టి గాయపర్చారు. డాక్టర్ చనిపోయాడనుకొని భావించి అక్కడి నుండి పారిపోయారు. తీవ్రంగా గాయపడిన వైద్యుడిని స్థానికుల సహాయంతో పోలీసులు దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా వైద్యుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు వరంగల్ ఏసీపీ నందిరాం ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం దర్యాప్తు చేపట్టారు. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను అరెస్ట్ చేశారు.


క్షేత్ర ప్రదర్శనలో పాల్గొన్న రైతులు, కంపెనీ ప్రతినిధులు

# మొగి పురుగు నియంత్రణ బేయర్ బీ కోటాతోనే సాధ్యం

## క్షేత్ర ప్రదర్శనలో పాల్గొన్న ప్రతినిధులు, రైతులు

అక్షర దర్బార్, పరకాల : వరిలో మొగి పురుగు నియంత్రణ, పిలికలు, వేరు వ్యవస్థ అభివృద్ధి డీయర్ బి కోటాతో సాధ్యమని బేయర్ ప్రతినిధులు తెలిపారు. చెన్నారావుపేట మండలం అక్కలచెడ గ్రామంలో బేయర్ నూతన ఉత్పాదన బి.కోటపై క్షేత్ర ప్రదర్శన చేశారు. ప్రదర్శనకి సుమారు 100 మంది రైతులు వచ్చారు. బికోట పనితీరుపై కంపెనీ ప్రతినిధులు పి.శ్రావణ్ కుమార్, డా.రంగారావు వివరించారు. కార్యక్రమంలో వరంగల్ రీజినల్ మేనేజర్ టి.ఆశోక్ రెడ్డి, పి.నారాయణ రెడ్డి, సి.సి.యంజి. సతీష్, శివేష్ తో పాటు బేయర్ సీడ్ ప్రొడక్షన్ టీం కూడా పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత

అక్షర దర్బార్చ, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పోగొట్టుకున్న బ్యాగు, ట్యాబును గురువారం తిరిగి ప్రయాణికురాలికి భూపాలపల్లి డిపో మేనేజర్ సమక్షంలో సిబ్బంది అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. ఈనెల 26న కాళేశ్వరం బస్టాండ్ లో శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన క్యాంపులో ఒక ప్రయాణికురాలు బ్యాగు ట్యాబ్ భూపాలపల్లి డిపో బస్సులో పోగొట్టుకున్నది. గుర్తించిన కండక్టర్ బాలు బ్యాగును కాళేశ్వరంలో అప్పగించగా కంట్రోలర్ కే.గంభీర్ రెడ్డి, భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు అధ్వర్యంలో ప్రయాణికురాలికి అందజేశారు. ఈ సందర్భంగా డీఎం ఇందు కండక్టర్ బాలును, డ్రైవర్ ను అభినందించారు.

# కుంభమేళాలో ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు



అక్షర దర్బార్, మహబూబాబాద్ : ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ దంపతులు గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. పరమ పవిత్రమైన మహా కుంభమేళాలో పాల్గొనడం సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని, మానుకోట నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఆయన వివరించారు.

# జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

## జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఖమ్మం–వరంగల్–నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ 93 శాతం, కరీంనగర్– నిజామాబాద్–మెదక్–ఆదిలాబాద్ ఉపాధ్యాయల పోలింగ్ 92 శాతం, పట్టభద్రుల పోలింగ్ 76 శాతం జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు జరిగినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ నిర్వహణలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులను ఆయన అభినందించారు.

## పోలింగ్ కేంద్రాల సందర్శన

ఎన్నికల పోలింగ్ లో భాగంగా గురువారం రేగొండ జెడ్పీహెచ్ఎస్ పోలింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సందర్శించారు. రేగొండ, మొగుళ్ల పల్లి, చిట్యాల మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. కార్యక్రమాల్లో భూపాలపల్లి ఆర్డీవో రవి, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

# పరకాల పోలింగ్ కేంద్రాల్లో డీసీపీ పరిశీలన

అక్షర దర్బార్, పరకాల : వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పరకాల పట్టణంలోని జూనియర్ కాలేజీ పోలింగ్ కేంద్రాన్ని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ విజయలక్ష్మి, సీఐ క్రాంతి కుమార్, ఎస్ఐ రమేష్ బాబు ఉన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్



# స్మగ్లర్లే.. సారథులు!

- విధి నిర్వహణలో కర్తవ్యాన్ని పక్కన పెడుతున్న కొందరు అధికారులు
- అక్రమ ఆదాయం సమకూర్చుకోవడానికి మార్గాల అన్వేషణ
- ఈ క్రమంలో అనుకూల వ్యక్తులను డ్రైవర్లుగా నియామకం
- ఓ అధికారి వాహనానికి స్మగ్లర్ ఆరోపణలు కలిగిన వ్యక్తి డ్రైవర్!
- మరో అధికారి వాహనం డ్రైవర్ స్మగ్లర్లతో దోస్తీ
- అక్రమాలపై విచారణకు ఉన్నతాధికారుల ఆదేశాలు
- 'అక్షరదర్బార్' కథనాల ఎఫెక్ట్

అక్షరదర్బార్, హనుమకొండ : అటవీ శాఖలోని కొందరు అధికారులు విధి నిర్వహణలో తమ కర్తవ్యాన్ని పక్కనపెడుతున్నారు. అక్రమార్జన కోసం అనువైన మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలో కలెక్షన్ కోసం తమకు అనుకూలంగా ఉండే వ్యక్తులను ఆఫీసులో వర్కర్ గా లేదా తమ వాహనానికి డ్రైవర్ గా నియమిస్తున్నారు. అక్రమార్కుల నుంచి తమకు అందే ముడుపులను వీరి ద్వారా వసూలు చేసుకుంటున్నారు. అయితే ఇందులో కొందరు స్మగ్లర్లని సైతం సారథులుగా ముందు పెడుతుండటం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. హనుమకొండ జిల్లాలో ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ ఓ రేంజ్ పరిధిలో స్మగ్లర్ ఆరోపణలు కలిగిన వ్యక్తి ఒక అధికారి వాహనానికి డ్రైవర్ గా పని చేస్తుంటే మరో అధికారి వాహనం డ్రైవర్ స్మగ్లర్లతో సన్నిహితంగా ఉంటుండటం చర్చనీయాశమైంది.

## - డ్రైవర్లపై ఆరోపణలు

హనుమకొండ జిల్లాలో కలప, ఇసుక అక్రమ దందా ఎక్కువగా జరుగుతున్న రేంజ్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి వాహనానికి డ్రైవర్ గా ప్రైవేటు వ్యక్తి పనిచేస్తున్నాడు. గతంలో ఈ వ్యక్తిపై స్మగ్లర్ అనే ఆరోపణలు ఉన్నట్లు తెలిసింది. ఇతని కుటుంబ సభ్యులు కూడా ఇదే రేంజ్ పరిధిలో కలప రవాణా చేస్తున్నట్లు తెలిసింది. స్మగ్లర్ ఆరోపణలు కలిగిన వ్యక్తిని తన వాహనానికి ప్రైవేటు డ్రైవర్ గా నియమించుకున్న అటవీ అధికారి కలప స్మగ్లర్ల నుంచి అవగాహన మేరకు ముడుపులను వసూలు చేసుకుంటున్నట్లు ప్రభుత్వ నిఘా విభాగాలకు ఫిర్యాదులు అందాయని సమాచారం. ఇక ఇదే రేంజ్ లో మరో అధికారి వాహనానికి డ్రైవర్ గా పనిచేస్తున్న వ్యక్తి ఈ రేంజ్ పరిధిలోని కలప, ఇసుక అక్రమ రవాణాదారులతో సన్నిహితంగా ఉంటున్నట్లు సమాచారం. కొన్నేళ్ల నుంచి ఈ వ్యవహారం నడుస్తున్నట్లు తెలిసింది. ఫలితంగా అటవీశాఖ ఉన్నతాధికారుల దాడులు, తనిఖీలు, కదలికల సమాచారం ఎప్పటికప్పుడు స్మగ్లర్లకు చేరుతున్నట్లు తెలిసింది. దీంతో స్మగ్లర్లు అధికారుల దాడుల సమయంలో అప్రమత్తమై అన్ని సరి చేసుకుంటున్నట్లు సమాచారం.

## - విచారణకు ఆదేశాలు

ఎల్కతుర్తి రేంజ్ పరిధిలో జరుగుతున్న అక్రమాలపై 'అక్షరదర్బార్' పత్రికలో వెలువడిన కథనాలపై అటవీశాఖ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. పట్టా భూముల్లో టేకు చెట్ల కటింగ్, రవాణాలో అక్రమాలపై మంగళవారం 'టేకు చెట్ల కటింగ్ చీటింగ్' శీర్షికన, ఓ అధికారి అక్రమాలపై బుధవారం 'అక్రమాలే ఆదాయ వనరులు' శీర్షికన 'అక్షరదర్బార్' పత్రికలో కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ వరుస కథనాలు అటవీ శాఖలో చర్చనీయాంశమయ్యాయి. వీటిపై స్పందించిన అటవీశాఖ ఉన్నతాధికారులు ఫ్లైయింగ్ స్క్వాడ్ ను విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శుక్రవారం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఎల్కతుర్తి అటవీ రేంజ్ పరిధిలో అక్రమాలపై విచారణ జరిపేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.



# రేపు నగరానికి బ్రహ్మానందం

- నిట్ లో జరిగే వేడుకలకు హాజరు
- 28 నుంచి ఎన్ఐటీలో స్ప్రింగ్ స్ప్రీ
- మూడు రోజులు ఉత్సాహంగా కార్యక్రమాలు

అక్షరదర్బార్, కాజీపేట: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ (ఎన్ఐటీ) ప్రతిష్టాత్మక సాంస్కృతిక ఉత్సవం 'స్ప్రింగ్ స్ప్రీ 2025' ఈనెల 28 నుండి మార్చి 2 వరకు నిర్వహించనున్నారు. 1978లో ఆవిర్భవించిన స్ప్రింగ్ స్ప్రీ దక్షిణ భారతదేశంలో అతిపెద్ద సాంస్కృతిక ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. స్ప్రింగ్ స్ప్రీ కళ, సాహిత్యం, నాటకం, నృత్యం, సంగీతం, క్విజ్, ఫోటోగ్రఫీ, పెయింటింగ్, ఫ్యాషన్ షోలు, రాక్ మ్యూజిక్ పోటీలు, మోడల్ యునైటెడ్ నేషన్స్, మినిట్ మేడ్ వంటి విభిన్న రంగాల్లో ఆసక్తికరమైన కార్యక్రమాలను ప్రదర్శించనున్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించేందుకు గొప్ప వేదికను అందించడంతో పాటు కొత్త కళా ప్రదర్శనలను ప్రోత్సహిస్తుంది. మొదటి రోజు గిన్నిస్ వరల్డ్ రికార్డు హోల్డర్, పద్మశ్రీ డా. కె. బ్రహ్మానందం ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించనున్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

- ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు, ఉపాధ్యాయులు
- మార్చి 3న ఫలితాలు

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు కొనసాగింది. నాలుగు గంటలకు క్యూలైన్లో నిల్చున్న వారందరికి అధికారులు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. కరీంనగర్–నిజామాబాద్–ఆద ిలాబాద–మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. అన్ని జిల్లాల్లో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరిగింది. అంతేకాకుండా 93 కామన్ పోలింగ్ స్టేషన్లల్లో( గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 773 పోలింగ్ స్టేషన్లో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో ఇందులో గ్రాడ్యుయేట్లు, టీచర్ పల్స్ ఎలా ఉండబోతుంది అనేది ఎన్నికలతో తేలనుందనే టాక్ వినిపిస్తోంది. కాగా మార్చి 3వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలకు తరలించి గట్టి బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

# 91.66 శాతం పోలింగ్..

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి పోలింగ్ హన్మకొండలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. హనుమకొండలోని యూనివర్సిటీ లా కాలేజీ, కాకతీయ డిగ్రీ కళాశాల లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావిణ్య సందర్శించి పోలింగ్ సరళిని గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలో 5215 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఇందులో 4780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 91.66 ఓటింగ్ శాతం నమోదయింది.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915